

మునిపల్లి : బుసారెడ్డిపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సిర్గాపూర్ : బొక్కస్‌గాంలో సద్దుల బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కోహీర్ : దిగ్వాల్ గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

## మాణిక్‌రావుకు మద్దతుగా ప్రచారం

న్యాల్‌కల్, ఆక్టోబర్ 21: జహీరాబాద్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకు మద్దతుగా మండల బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని రాఘవపూర్, ముర్తుజాపూర్, చాల్కి, చీకూర్తి గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీందర్, ఎంపీపీ వైస్ చైర్మన్ గౌసొద్దీన్, బీఆర్‌ఎస్ నాయకులు పాండురంగారావుపాటిల్, భాస్కర్, బస్వరాజ్‌పాటిల్, భూమారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మాజిద్‌పటేల్, సంగమేశ్వర్, సర్పంచులు శరణప్ప పాల్గొన్నారు.



రాఘవపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్

## ఔరంగనగర్‌లో ఘనంగా బోనాలు

రాయికోడ్, అక్టోబర్ 21 : మండలంలోని ఔరంగనగర్‌లో నవరాత్రోత్సవాల్లో భాగంగా శనివారం బోనాలు తీశామని సర్పంచ్ నాగార్జున తెలిపారు. రాయికోడ్‌లోని ముత్యాలవాడలో ఉన్న ముమ్మాదేవి ఆలయంలో నవరాత్రోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ తెలిపారు. ఈ నవరాత్రి ఉత్సవాల్లో ఏడో రోజు శనివారం చదువులతల్లి సరస్వతీదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రతిరోజు ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యకలాపాలు, భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయాల కమిటీ సభ్యులు అంజయ్య, సందీప్, యాదగిరి, వీరేశం, నరేశ్, సంగమేశ్, నవీన్ ఉన్నారు.



ఔరంగనగర్‌లో అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న భక్తులు

## పోలీసు అమరవీరులకు నివాళులు

నారాయణఖేడ్, అక్టోబర్ 21 : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నారాయణఖేడ్ పట్టణంలో డివిజన్ పోలీసు అధికారులు పోలీసు ఫ్లాగ్ డే నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసి అమరులైన పోలీసు జవాన్లకు స్థాని క పట్టణ పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ విద్యాచరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌరవ వందనం సమర్పించారు.

# తీరొక్క పూలతో బతుకమ్మ సంబురాలు

జిన్నారం, అక్టోబర్ 21: మండలంలోని ఊట్ల, దాదిగూడ, రాం నగర్ కాలనీ, మంగంపేట గ్రామాల్లో శనివారం బతుకమ్మ పండుగ సంబురాలు ఘనంగా జరిగాయి. గునుగు, తంగేడు, బంతి, పట్టుకుచ్చులు, ఉసిక పువ్వు తీరొక్క పువ్వులతో బతుకమ్మలు చేసిన మహిళలు ఇండ్లల్లో బతుకమ్మలకు పూజలు చేశారు. అనంతరం కొద్ది సేపు ఇండ్ల ముందు బతుకమ్మలను పెట్టి ఆడారు. అనంతరం అందరు కలిసి ఆలయాల వద్దకు చేరుకొని బతుకమ్మలను ఒక్కదగ్గర పెట్టి డీజేలో బతుకమ్మ పాటల నడుమ ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. సర్పంచ్‌లు ప్రశాంతి నరేందర్, ఆంజనేయులు, మాజీ సర్పంచ్‌లు జింకల శివరాజ్, వెంకట్రాంరెడ్డి, గోవిందరాజు, మాచబోయిన మల్లేశ్, జయప్రకాశ్, ఉపసర్పంచ్ నక్కనాగరాజు, రవీందర్, దొమ్మ సురేశ్, బుషిగారికృష్ణ, మోతె కృష్ణ, గ్రామ నాయకులు, యువకులు పాల్గొన్నారు. చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు బతుకమ్మ ఘాట్‌ల వద్ద ప్రత్యేక లైట్లు ఏర్పాటు చేశారు.



ఓల్డ్ అల్వీపురంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



వట్‌పల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



అమీన్‌పూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కంది : చిమ్నాపూర్‌లో



మనూరులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్** APGVB
హెడ్ ఆఫీస్ : వరంగల్ రీజినల్ ఆఫీస్ : సంగారెడ్డి

**వేలం అమ్మకం ప్రకటన (బంగారం)**

దిగువ తెలిపిన వ్యక్తులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, వారు తమ రుణ ఖాతాలలో బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వారికి నోటీసులు పంపబడినవి. అందువల్ల **31-10-2023**న లేదా ఆలోగా బకాయి మొత్తాలు మరియు ఇతర ఛార్జీలు చెల్లించి తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విడిపించుకోవాల్సిందిగా వారు కోరబడుతున్నారు. విఫలమైనచో సదరు సెక్యూరిటీలు **31-10-2023న సా॥ 4.00 గం.కు** లేదా తరువాత ఏదేని ఇతర అనుకూలమైన తేదీన బ్యాంక్ పూర్తి విచక్షణ మేరకు తదుపరి నోటీసు లేకుండా **సంబంధిత శాఖల** వద్ద బ్యాంక్ ఆవరణ వద్ద రుణగ్రహీత ఖర్చుతో బహిరంగ వేలంలో బ్యాంక్ ద్వారా విక్రయించబడతాయి.

| క్ర. సం. | బంగారం రుణ ఖాతా నెం. | రుణగ్రహీత పేరు & చిరునామా | బంగారం గ్రాములలో | శాఖ పేరు |
|---|---|---|---|---|
| 1 | 73193093515 | **ఫకీర్ అహ్మద్, తండ్రి: ఫకీర్ మైనోద్దీన్,** ఇం.నెం. 1-92, సింగ్తం (Singtham) (గ్రా), రాయికోడ్ (మం), పిన్-502 257. | 23.74 | సింగ్తం (Singtham) శాఖ (8113) మొబైల్ నెం. 9490157371 |
| 2 | 73196421885 | **ఫకీర్ అహ్మద్, తండ్రి: ఫకీర్ మైనోద్దీన్,** ఇం.నెం. 1-92, సింగ్తం (గ్రా), రాయికోడ్ (మం), పిన్-502 257. | 19.83 | సింగ్తం శాఖ (8113) మొబైల్ నెం. 9490157371 |
| 3 | 73193354795 | **దేవదాస్ మైతరి, తండ్రి: సంగయ్య,** ఇం.నెం. 2-42, రాయిపల్లి (గ్రా), రాయికోడ్ (మం), పిన్-502 257. | 23.84 | సింగ్తం శాఖ (8113) మొబైల్ నెం. 9490157371 |
| 4 | 73198345390 | **సిరూర్ అంజన్న, తండ్రి: బసవయ్య,** ఇం.నెం. 1-69, హస్నాబాద్ (గ్రా), రాయికోడ్ (మం), పిన్-502 257. | 14.46 | సింగ్తం శాఖ (8113) మొబైల్ నెం. 9490157371 |
| 5 | 73197490439 | **చెవుల సుశీల, భర్త: నాగరాజు,** ఇం.నెం. 4-72/2, బొంతపల్లి (గ్రా), జిన్నారం (మం), పిన్-502 313. | 64.83 | బొంతపల్లి శాఖ (8205) మొబైల్ నెం. 8332988640 |
| 6 | 73212212527 | **దొమ్మ లక్ష్మి, భర్త: రాములు,** ఇం.నె. 2-23, మాధారం (గ్రా), జిన్నారం (మం), పిన్-502 319. | 28.9 | జిన్నారం శాఖ (8110) మొబైల్ నెం. 9490157368 |
| 7 | 73200913782 | **తలారి చెన్నయ్య, తండ్రి: అబ్రహం,** ఇం.నెం. 2-23, పోతిరెడ్డిపల్లె, అందోల్, సంగారెడ్డి-502 273. | 3.02 | చౌట్కూర్ శాఖ (8138) మొబైల్ నెం. 9490157387 |
| 8 | 73204251666 | **నేనావత్ గోపాల్, తండ్రి: వచ్యా,** ఇం.నెం. 3-15, ఉమ్లా నాయక్ తండా, లక్ష్మీసాగర్, పుల్కల్ (మం), సంగారెడ్డి, పిన్-502 273. | 10.24 | చౌట్కూర్ శాఖ (8138) మొబైల్ నెం. 9490157387 |

**తేది: 21-10-2023** సం/- **రీజినల్ మేనేజర్, APGVB, సంగారెడ్డి రీజియన్.**


## హైకోర్టు జడ్జి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నారాయణఖేడ్, అక్టోబర్ 21: నారాయణఖేడ్ పట్టణ పరిధిలోని మంగల్‌పేట వాస్తవ్యులు, తెలంగాణ హైకోర్టు జడ్జి జూకంటి అనిల్‌కుమార్ తల్లి లక్ష్మీబాయి మృతి చెందారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలదండలు వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ రుబీనానజీబ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగేశ్, సీనియర్ నాయకులు సత్యం, పండరి ఉన్నారు.



పార్థివ దేహం వద్ద నివాళులర్పించి, జడ్జిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

# కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు



అందోల్ : జోగిపేటలో పూజలు నిర్వహిస్తున్న కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి

మనూరు/అందోల్, ఆక్టోబర్ 21: గ్రామాల్లోని దేవీ నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మండల కేంద్రంతో పాటు మాయికోడ్, బాదల్‌గావ్, డౌవూర్, బోరంచ గ్రామాల్లో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి దుర్గా మాత విగ్రహాలకు ప్రత్యేక పూజ లు నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవా ల్లో భాగంగా శనివారం సరస్వతీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది.

జోగిపేటలో ప్రతిష్టించిన దుర్గామాత వద్ద రాష్ట్ర ట్రేడ్‌ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి..అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.